## పేదలు బాధలు పట్టించుకోని వేంసూరు తహసిల్దార్ మరియు కార్యాలయ సిబ్బంది

**ఇదే పరిస్థితి కొనసాగితే తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం**
**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ**



**వేంసూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ డిసెంబర్ 21.** వేంసూర్ తహసిల్దార్ కార్యాలయానికి పేదలు తమ సమస్యలు చెప్పుకోవడానికి వెళితే కనీసం పట్టించుకునే పరిస్థితి లేకుండా పోతుందని, ఈరోజు ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం చేయాలని దరఖాస్తు ఇవ్వడానికి వెళ్ళిన మహిళలు సుమారు రెండు గంటలపాటు అక్కడ పడి కాపులు పడినా తహసిల్దార్ గారు లేరని ఆయన వచ్చే వరకు దరఖాస్తు తీసుకోమని చెప్పడంతో తహసిల్దార్ కి ఫోన్ చేస్తే మా ఆర్ఐ గారిని తీసుకోమని చెప్పడం,ఆర్ఐ ఎమ్మార్వో గారు నాకు ఫోన్ చేస్తేనే తీసుకుంటానని చెప్పటం,ప్రజలతో చెలగాటమాడుతున్న పరిస్థితి దారుణంగా ఉంది.వారిద్దరి మధ్య సుమారు రెండు గంటలపాటు మహిళలు భోజనం లేక మంచినీళ్లు లేక ఇబ్బందులు పడటం, కార్యాలయం ముందు కూర్చొని కూర్చొని చేసేదేమీ లేక గోడకు తమ వినతి పత్రాన్ని అంటించి వెళ్లడం జరిగిందని.ఈ పరిస్థితి చూస్తే ప్రజలు తహసిల్దార్ కార్యాలయానికి రావడానికి భయపడుతున్న పరిస్థితి కనపడుతుందని,అధికారులు ఇదే పరిస్థితి కొనసాగిస్తే సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ హెచ్చరించారు.అధికారులు అంటే రాజులు కాదని ప్రజల యొక్క బాధలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.అధికారులు ఒకరిపై ఒకరు పెట్టుకొని ప్రజలతో చెలగాట మాడుతున్న పరిస్థితి మంచిది కాదని,ఆఫీసుకు వచ్చినటువంటి ప్రజలకు కనీస సమాచారం సమాధానం చెప్పి గుర్తించాలని,అధికారులు తమ తీరు మార్చుకోకపోతే జిల్లా ఉన్నత దృష్టికి తీసుకుపోతామని దండు ఆదినారాయణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మహిళా సమైక్య సత్తుపల్లి డివిజన్ అధ్యక్షురాలు షేక్.రంజాన్ బి, ఏఐవైఎఫ్ నాయకులు హమీద్,అజయ్,రమేష్ ,నాగ మల్లేశ్వరి,గంగ ,సలీమా బేగం,గౌతమి,దుర్గ, తిరుపతమ్మ ,మాధవ ,పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా :** అన్నపురెడ్డిపల్లిలోని తెలంగాణ సాంఘీక,సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలతరగతి గదులను,హాస్టల్ గదులను వంటశాలను తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొన్న జిల్లా ఎస్పీశనివారం రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అన్నపురెడ్డిపల్లిలోని సాంఘిక,సంక్షేమ



బాలుర ఆశ్రమ పాఠశాలను కళాశాలను ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది.ముందుగా తరగతి గదులకు వెళ్లి అక్కడ ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరిశీలించి,విద్యార్థులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థుల అందరితో సమావేశమయ్యారు.హాస్టల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు కష్టపడి చదువుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో మెలుగుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరేలా మెలగాలని తెలియజేశారు.మన తల్లిదండ్రులను చదువు చెప్పే గురువులను జీవితంలో ఏ స్థాయికి చేరినా మరువకూడదని తెలిపారు.చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు.సినిమాలలో చూపించే మంచిని మాత్రమే తీసుకొని ఆ మార్గంగా స్ఫూర్తిని పొందాలని,హీరో లాగా నిజజీవితంలో ఫీలయ్యి చెడు మార్గంలో నడిస్తే చివరికి జీరో అవుతారని అన్నారు.అనంతరం వంటశాలను స్టోర్ రూమ్ డైనింగ్ హాలును పరిశీలించి అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు.తెలంగాణ ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న కొత్త మెనూ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజన కార్యక్రమంలో పాల్గొని వారితో కలిసి విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పై ఇన్స్పెక్టర్ నాగరాజు,జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి,అన్నపురెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందించిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి



**మన ప్రజా ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్/ 21** /నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీ కి చెందిన తన్వీర్ బేగం ఉమేర్ కు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశానుసారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన వారి సోదరులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి వారితో బి రాజు. విష్ణువర్ధన్ రెడ్డి. సంగ్రామ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజనం ఆకస్మికంగా తనిఖీ



**బిఆకస్మికంగా తనిఖీ చేసిన సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఎర్రబోలు రాజిరెడ్డి**
**-సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాలమేరకు..**
**-నర్సాపూర్ రెండో వార్డ్ లో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఎర్రబోలు రాజిరెడ్డి**



**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:** సిద్దిపేట మున్సిపాలిటీ రెండవ వార్డు నర్సాపురంలో వార్డ్ ఇంచార్జ్ రాజేందర్ గారు మండల పరిషత్ ప్రాథమి కొన్నత పాఠశాలను ఆకస్మాకంగా తనికి చేసి అలాగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. వంట చేసే వాళ్లకు విద్యార్థులకు సరైన భోజనం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మెనును క్రమం తప్పకుండా అందించాలని విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీసే విధంగా వారంలో ఒకసారి ఆటల పోటీలు నిర్వహించాలని



పాఠశాల ఎల్లప్పుడు శుభ్రంగా ఉండాలని ఉపాధ్యాయులకు సూచిస్తూ సూచనలు చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఎర్రబోలు రాజిరెడ్డి ఓ బి సి సెల్ జిల్లా సెక్రెటరీ జోంగోని శ్రీనివాస్ గౌడ్ వార్డ్ అధ్యక్షులు నాయిని సాయిమల్లు ఉపాధ్యక్షులు బండారి కనకరాజు రాజమణి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోత్కూరి శ్రీనివాస్ రవి కనకయ్య యాదగిరి బాల కిషన్ మరియుకమిటీ సభ్యులు బండారి లింగం భవాని పాల్గొన్నారు...

## క్రిస్మస్ సెలబ్రేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**మన ప్రజా ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ /21/** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని సాయిబాబా ఫంక్షన్ హాల్లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించు క్రిస్మస్ సెలబ్రేషన్ లో ముఖ్య అతిధులుగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీ వరెడ్డి అనంతరం నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం అందరితో



కలిసి కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఆర్డిఓ అశోక్ చక్రవర్తి గ మరియు వివిధ మం డలాల ఎంఆర్ఓ మరియు సామెల్, అమృత్, దేవదాస్,మరియు వివిధ గ్రామాల పాస్టర్ లు, మరియు మున్సిపల్ ఛైర్మెన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, తహేర్ మండల అధ్యక్షులు,పండరి రెడ్డి,ముం తాజ్ సెట్,అర్జున్,మాజీ ఎంపీటీసీ లు శంకర్ ముదిరాజ్,నెహ్రూ నాయక్,కిషన్ నాయక్ ,కశయ్య,బండారి సాయిలు,జైరాజ్,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## మైనంపల్లి హనుమంతరావుకి స్వాగతం పలికిన చేగుంట కాంగ్రెస్ నాయకులు



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట డిసెంబర్ 21,**మెదక్ సీఎం పర్యటన సందర్భంగా సభ స్థలాన్ని పరిశీలించడానికి వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మెదక్ పర్యటన భాగంగా చేగుంట గాంధీ చౌరస్తా వద్ద వారిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆద్వర్యంలో స్వాగతం పలకడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల కమిటీ సభ్యులు వివిధ హోదాలో ఉన్న నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

**దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు.**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట డిసెంబర్ 21** మెదక్ జిల్లా చేగుంట గాంధీ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం ఎస్సీ ఎస్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధీ చౌరస్తా లో ఎదుట అమిత్ షా కు వ్యతిరేకంగా నినాదాలు చేసి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అమితాషా వెంటనే జాతి ప్రజలకు క్షమాపణ చెప్పాలని, తక్షణమే అత్తన్ని చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మసాయిపేట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్,ధర్మ వత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## పేదవాడి సొంతింటి కల సాకారం కాబోతుంది

**- ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు - కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బాలరాజు**



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట డిసెంబర్ 21** మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని కసన్ పల్లి గ్రామం లో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బాలరాజు, పంచాయతీ సెక్రటరీ తో ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి పేదవాడు సొంతటికల సహకారం కాబోతుందని ఇల్లు లేని నిరుపేదలకు ఇంద్రమ్మ ఇల్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.గ్రామంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు చేపట్టిన ఇంటింటి సర్వేలో గ్రామంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లను కేటాయించింది .ఇళ్ళు లేని పేదవారికి ఇంటి స్థలం,నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలను ప్రభుత్వం అందిస్తుందని పారదర్శకమైన ఎంపికకు మొబైల్ యాప్ రెడీ చేసిందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక మొబైల్ యాప్ ఆవిష్కరణ చేసిందని ప్రజా విజయోత్సవంలో భాగంగా ఇవాళ ప్రభుత్వం పేదవాడి సొంతింటి కల సాకారం కాబోతుంది,డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు జరిగిన ప్రజాపాలన ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను మరోసారి ధృవీకరించకుని లబ్ధిదారుల ఎంపికను చేపడుతుందనీ అన్నారు. ఇంటికీ వచ్చిన అధికారులకు సంబంధిత వ్యక్తుల ఆధార్ కార్డు, ఫోన్ నెంబరు అందించి మీ ఇంటి ప్రస్తుత పరిస్థితి ని తెలిపే విధంగా అధికారులకు సహకరించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ అభివృద్ధి కమిటీ సబ్యులు తదితరులు పాల్గొన్నారు

## అనంతారం చెరువులోకి నీళ్లు విడుదల చేయాలి

**బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ కో కన్వీనర్ బత్తిని స్వామి గౌడ్**



**మన ప్రజాప్రతినిధి/ మానకొండూర్ తేదీ 21డిసెంబర్** ఇల్లంతకుంట మండలంలోని అన్నపూర్ణ (అనంతగిరి) రిజర్వాయర్ ఓవర్ ఫ్లో గేట్ల ద్వారా పెద్దలింగాపూర్ ఒర్రె మీదుగా అనంతారం పెద్ద చెరువులోకి నీళ్లు విడుదల చేయాలని బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ కో కన్వీనర్ బత్తిని స్వామిగౌడ్ అన్నారు.గత ఏడాది నీళ్లు విడుదల చేయకపోవడంతో చెరువులు ఎండిపోయి పంటలు కూడా ఎండిపోయాయని అన్నారు.ప్రస్తుతం అనంతగిరి మెయిన్ కెనాల్ కు మాత్రమే నీళ్లు విడుదల చేశారని పేర్కొన్నారు.అనంతారం చెరువు నింపి అక్కడి నుంచి రహీంఖాన్ పేట సింగరాయ చెరువు, బిక్కవాగులోకి నీళ్లు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు.నీటిపారుదల శాఖ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి నీళ్లు విడుదల చేయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష డప్పుల కళాకారుల కవాతు మండల కమిటీ సమావేశం



**మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల,** నేరేడుచర్ల మండల కేంద్రంలో జనవరి 27న నిర్వహించ తలపెట్టిన 1000 గొంతులు లక్ష డప్పుల కళాకారుల కవాతు మండల కమిటీ సమావేశం ఇంజమూరి మల్లయ్య మాదిగ అధ్యక్షత నిర్వహించగా ముఖ్యఅతిథిగా కోట వీరన్న మాదిగ కళాకారుల కవాత్ జిల్లా ఇన్చార్జ్ పాల్గొని ప్రసంగించారు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 27న జరిగే సభకు విజయవంతం చేయాలని శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు ఉమ్మడి నేరేడుచర్ల మండల కమిటీ ఎన్నికచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎడవల్లి చంద్రయ్య మాదిగ యడవల్లి అరుణ్ మాదిగ వడ్లమూడి ఉపేందర్ మాదిగ మంద కాంతయ్య మాదిగ ఇంజమూరి రాజేష్ మాదిగ మాతంగి వెంకటేశ్వర్లు మాదిగ దూరపల్లి వెంకటేశులు మాదిగ నందిగాం సైదులు కొత్తపెల్లి బాబు ఉమ్మడి మండల కమిటీ అధ్యక్షులు దూరపల్లి వెంకటేశ్వర్లు మాదిగ ఉపాధ్యక్షులు వడ్లమూడి ఉపేంద్ర మాదిగ అధికార ప్రతినిధి యడవల్లి అరుణ్ మాదిగ కార్యదర్శి నందిగం సైదులు మాదిగ కోశాధికారి మాతంగి వెంకటేశ్వర్లు . కార్యవర్గ సభ్యులు ఒగ్గు సైదులు మంద నాగయ్య మాతంగి విజయ్ పోతుగంటి మధు ఇంజమూరి పున్నయ్య మహిళ కమిటీ. అధ్యక్షురాలు రాపోలు గంగ ఉపాధ్యక్షురాలు నన్నెపంగ సంధ్య కార్యదర్శి నన్నెపంగా రమణ అధికార ప్రతినిధి కోట వెంకటమ్మ ఇటీ మండల కమిటీలకు గౌరవ అధ్యక్షులుగా ఇంజపూరు మల్లయ్య మాదిగ ఎడవల్లి చంద్రయ్య మాదిగ పాల్గొన్నారు

